# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 29 మే, 2024,
పేజీలు 08


## ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి



**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**మంచిర్యాల ప్రతినిధి,మే 28, సూర్య మేజర్ న్యూస్ :**
లోకసభ ఎన్నికలలో భాగంగా జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తరువాయి...2లో

### లోకసభ ఎన్నికల కౌంటింగును

## పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 మే సూర్య మేజర్ న్యూస్**



జూన్ 4న జరిగే లోక్సభ ఎన్నికల కౌంటింగ్ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. జూన్ 4న అదిలాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో జరిగే ఓట్ల లెక్కింపునకు విధులు నిర్వహించే సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోఅబ్జర్వర్లకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యాక్రమానికి 001 సిర్పూర్, 005 ఆసిఫాబాద్ సహాయ ఎన్నికల అధికారులు దీపక్ తివారీ, దాసరి వేణుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హాజరయ్యారు. కౌంటింగ్ రోజున నిర్వహించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. కౌంటింగ్కు విధులు నిర్వహించే సిబ్బంది కౌంటింగ్ పూర్తయ్యే వరకు వరకు అప్రమత్తంగా ఉండాలని, విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. తరువాయి..2లో

## పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**నిర్మల్ ప్రతినిధి,మే 28, సూర్య మేజర్ న్యూస్**





పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓట్ల లెక్కింపు పై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపును పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనబోయే సిబ్బంది సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా పోలీసుశాఖ వారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనధికార వ్యక్తులేవరూ కౌంటింగ్ కేంద్రలలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్, సకాలంలో ఈ వీ ఎం ఓట్ల లెక్కింపు ప్రారంభించి, ఖచ్చితమైన ఫలితాలను వెలువరించాలని ఆదేశించారు. రౌండ్ల వారిగా పూర్తయిన లెక్కింపు వివరాలను సంబంధిత ఫారాలలో నింపాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సందేహాలు, సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.అన్ని కౌంటింగ్ కేంద్రాల దగ్గర మీడియా సెంటర్లు ఏర్పాటు చేసి లెక్కించిన ఓట్ల వివరాలను అందజేయాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తాన్ని సీసీ టీవీ రికార్డింగ్ చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు అన్నీ ఏర్పాట్లను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే లెక్కింపు విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణలునిర్వహించామని, రౌండ్ల వారిగా ఫలితాలను వెల్లడించడానికి ఐటీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, ముధోల్, ఉట్నూర్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జీవాకార్ లు, డీఎస్పీ గంగారెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్,ఈడీఎం నదీం,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కౌటింగ్ సిబ్బందికి శిక్షణ

**ఆదిలాబాదు బ్యూరో,28మే,సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న నిర్వహించనున్న సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సిబ్బంది శిక్షణలో రిటర్నింగ్ అధికారి రాజర్షిషా పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబందించి సిబ్బందికి ట్రైనర్ లక్ష్మన్ ద్వారా శిక్షణను ఇప్పించారు.ఈ శిక్షణలో ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ మరో వారం రోజులు మాత్రమే ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబందించి ఎన్నికల ఫలితాల సమయం ఉందని, అసెంబ్లీ స్థానాల వారిగా పోలైన ఓట్లు, మొత్తం పోలింగ్ బూత్ల ఆధారంగా లెక్కింపు టేబుళ్లను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.జూన్ 4న ఉదయం 8.00 గంటల నుండి పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం.ల ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని,వేరువేరుగా టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మొత్తం పూర్తి స్థాయి ఫలితాల వెల్లడికి మధ్యాహ్నం 3.00 గంటల వరకు సమయం పట్టనుందని, కౌంటింగ్ ప్రక్రియ లో ఎన్నికల పరిశీలకులు,సహాయ రిటర్నింగ్ అధికారి,సూపర్ వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్స్,మైక్రో అబ్జర్వర్స్,వీరితో పాటు వివిధ పార్టీల ఎన్నికల ఏజెంట్లు ఉంటారని ఆన్నారు.ఈ క్రమంలో ఓట్ల లెక్కింపు రోజు విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.శిక్షణలో పూర్తి అవగాహన కల్పించుకోవాలని, తెలియని విషయాలు తెలుసుకోవాలని ఆన్నారు.ఈ శిక్షణలో సహాయ రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తా,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్డీఓ. వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా ఈ నెల 13న జరిగిన పోలింగుకు సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు హాజరయ్యే ఎన్నికల అధికారులు,సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు,విద్యుత్ సరఫరా,ఇంటర్నెట్ ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని,ఓ.ఆర్.ఎస్.,వైద్య సిబ్బంది,అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, కేంద్రంలోనికి సరైన అనుమతి లేని వారిని,మొబైల్ ఫోన్లను అనుమతించరాదని తెలిపారు.ట్రాఫిక్ నియంత్రణ,వాహనాల పార్కింగ్, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ఇతరత్రా ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రౌండ్ల వారీగా ఫలితాలు వెలువరించే సమయంలో కౌంటింగ్ కేంద్రం ఎలాంటి ఘటనలు జరుగకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీలో జరిగిన లోక్సభ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీసు శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు




ప్రక్రియలో పాల్గొనే ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవసరమైన త్రాగునీరు, మూత్రశాలలు, ఆహారం ఏర్పాట్లతో పాటు నిరంతర విద్యుత్, ఇంటర్నెట్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్లు, రౌండ్ల వారీగా ఫలితాలు వెలువరించేందుకు మీడియా సెంటర్ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి అంశాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని, ఎన్నికల సిబ్బంది, సహాయక సిబ్బంది కౌంటింగ్ కేంద్రంలోనికి వెళ్ళేందుకు అవసరమైన అనుమతి పత్రాలను జారీ చేయడం జరుగుతుందని, ఆ ప్రకారంగా పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు,ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ.,ఆర్&ఆర్) డి.చంద్రకళ, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**లోకసభ ఎన్నికల కౌంటింగును**

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో సమయపాలన పాటించాలని అన్నారు. అనధికార వ్యక్తులు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించబడరని, ప్రతి ఒక్కరు ఐడెంటిటీ కార్డు ధరించాలని చెప్పారు. 001 సిర్పూరు నియోజక వర్గానికి 14 టేబుళ్ళు, 23 రౌండ్లు, 005 ఆసిఫాబాద్ 16 టేబుళ్లు, 23 రౌండ్లు ఉంటాయన్నారు. కౌంటింగ్ సూపర్వైజర్లు మూడవ ర్యాండమైజేషన్ అనంతరం ఏ టేబుల్కు కేటాయించబడుతారో ఆ టేబుల్ వద్ద




విధులు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి మూడు రౌండ్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తమ టేబుల్ వద్దకు వచ్చే కంట్రోల్ యూనిట్ను తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానిదో లేదో సరిచూసుకోవాలన్నారు. కౌంటింగ్ సమయంలో ఏవైనా సందేహాలుంటే సహాయ ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకోవచ్చునని తెలిపారు. కౌంటింగ్ జరుగుతున్న సమయంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ట్రైనర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ మహా సింధూర పూజా కార్యక్రమం

**తలమడుగు,మే 28 సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలం లోని దేవాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ బాలంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో హనుమాన్ దీక్షదారులు ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో హనుమాన్ మహా సిందూర పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ఆదిలాబాద్ గోపాల కృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి మరియు దశరథ్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్థికంగా మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో భక్తులను గ్రామస్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు హనుమాన్ భక్తులు తదితరులున్నారు.



**పాడి పశువుల పెంపకం పై**

## యజమానులు ప్రత్యేక దృష్టి సారించాలి



**ఇచ్చోడ ,మే 28 సూర్య మేజర్ న్యూస్**

పాడి పశువుల పెంపకం వాటి ఆరోగ్యం పట్ల యజమానులు ప్రత్యేక దృష్టి సారించాలని,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిషన్ అన్నారు,మంగళవారం ఇచ్చోడ మండలకేంద్రంలోని పలు డైరీ ఫాం లను మండల పశు వైద్య అధికారి డాక్టర్ గోవింద్ నాయక్తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డైరీ రైతులతో మాట్లాడుతూ పాడి పశువులకు వర్షాకాలం ప్రారంభంలో సరైన టీకాలు వేయించి వ్యాదుల బారిన పడకుండా,చూసుకోవాలని అన్నారు.పాల దిగుబడి కూడా తగ్గకుండా చూసుకోవాలని సూచించారు.అదేవిధంగా వేసవిలో పాడి పశువులకు నీరు ఎక్కువగా అందిస్తూ ఆకుపచ్చ పశుగ్రాసాన్ని అందించడం వల్ల పాల దిగుబడి తగ్గకుండా కాపాడుకోవచ్చని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డైరీ రైతులు అభిషేక్,శివ,పశు వైద్య సిబ్బంది సిబ్బంది శేఖర్,రమేష్ పాల్గొన్నారు

## పత్తి విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలు

**ఆదిలాబాద్ టౌన్,28మే,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైతన్నలు ఆందోళన ఫర్టిలైజర్ దుకాణాల వద్ద మంగళవారం ఉదయం నుంచి పత్తి విత్తనాల ప్యాకెట్ల కోసం పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళ రైతులు. విత్తన దుకాణాల వద్ద గందరగోళంతో పోలీస్ పహారా మధ్య విత్తనాల విక్రయాలు జరిగాయి. తొలకరి జల్లు పడగానే రైతులు ఫర్టిలైజర్ దుకాణాల ఎదుట బారులు తీరడతో ఇది అనువుగా భావించి దుకాణాల యాజమాన్యాలు విత్తనాలను అధిక రేట్లకు విక్రయించేందుకు బ్లాక్ మార్కెట్లకు తరలించి విత్తనాలు దుకాణంలో లేవని ప్రచారం చేస్తూ అధిక ధరలకు అమ్ముకొనుటకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ వ్యవసాయ అధికారులు నాసిరకం విత్తనాలను నియంత్రించడంతోపాటు, అధిక ధరలకు అమ్ముతున్న దుకాణాలపై కనీసం కన్నెత్తి కూడా చూడని దుస్థితి. రైతులందరికీ సరిపడ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.



## ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా రోగులకు అన్నదానం

**బెల్లంపల్లి, మే 28, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపెల్లి శంకర్ - రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యం లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, ఇతర రోగులకు సాయి భోజన్ అన్నదానం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు తమ సేవా సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా బెల్లంపల్లిలో ఆకలితో అలమటించే వారి ఆకలి దప్పులు తీరుస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. పేదల ఆకలి తీర్చడమే తమ సంస్థ సూర్య ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ రాజేశ్వరి, సేవకులు, ఈగురపు భాస్కర్, కాదపాక మహేందర్, దాగం తిరుపతి, ఎస్.కె షాహిన్, వేల్పుల రాజేందర్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు

# జూన్ 12లోగా పూర్తవ్వాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 మే సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు జూన్ 12 లోగా పూర్తవ్వాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి లతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను ఈ నెల 30 లోగా ప్రారంభించి, జూన్ 12 లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు 282, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శపాఠశాలలు 18 స్కూళ్లలో త్రాగునీరు, టాయిలెట్లు, పాఠశాల గదుల మరమ్మతులు, విద్యుద్దీకరణ పనులు సత్వరమే చేపట్టాలని తెలిపారు. ఈ పనులను ప్రధానోపాధ్యాయులు, ఎస్సీఆర్పీలు ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు గ్రామ సమైక్య సంఘం సభ్యులతో సమన్వయం చేసుకుని ప్రతిరోజు పాఠశాలలను సందర్శించి పనుల పురోగతిపై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించవద్దని, వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎస్సీఆర్పీలు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఏపిసి పనులు పరిశీలన

**కాసిపేట,మే 28,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల నోడల్ ఆఫీసర్ రమేష్ మంగళవారం ఏఏపిసి పనులను పరిశీలించారు ఏఏపిసి లో భాగంగా పాఠశాల విద్యార్థుల యూనిఫాం లు కుడుతున్న సెంటర్లను సందర్శించారు. ముత్యంపల్లి, దేవాపూర్ సెంటర్లను సందర్శించి పాఠశాలలను తెరిచేలోపు విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టి అందివ్వాలని గ్రూపు సభ్యులకు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మోడల్ లో యూనిఫామ్స్ కుట్టాలని గ్రూప్ సభ్యులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో కాసిపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, సీఆర్పి రమేష్ పాల్గొన్నారు.



విద్యా సంవత్సరం ప్రారంభానికి

# పాఠశాలలు సిద్ధం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల,మే28, సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులు వేగవంతం చేసి పాఠశాలలను సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలలో కొనసాగుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలల ప్రారంభంలోగా పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ పనులతో పాటు తరగతి గదుల మరమ్మత్తులు, బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలల పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని సందర్శించి దుస్తుల తయారీ పురోగతిని పరిశీలించారు. తరగతులు ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించే విధంగా కృషి చేయాలని, ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎన్.టి.ఆర్.నగర్,హమాలివాడలలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సంవత్సరం వర్షాలు ముందుగానే కురుస్తున్నాయని, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువలలో ఎక్కడా చెత్తా, చెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పూడిక తీసి శుభ్రంగా ఉంచాలని, తద్వారా వరదనీరు నివాస ప్రాంతాలలోకి రాకుండా కాలువల ద్వారా వెళ్ళే



అవకాశం ఉంటుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఉల్లంఘించిన వారికి నిబంధనల మేరకు జరిమానా విధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తేనెటీగల పెంపకం ద్వారా

# స్వయం ఉపాధి పొందవచ్చు

- సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28 మే సూర్య మేజర్ న్యూస్**



తేనెటీగల పెంపకం ద్వారా రైతులు, నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందవచ్చునని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఐటీడీఏ పరిధిలో గల గిరిజన యువతీ, యువకులు, రైతుల కోసం తేనెటీగల పెంపకంపై శిక్షణా





తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తేనెటీగల పెంపకం ద్వారా స్వయం ఉ పాధి పొందటంతో పాటు, పంట దిగుబడులు గణనీయంగా వృద్ధి చెందుతాయని చెప్పారు. జీవవైవిధ్యంలో తేనెటీగల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. తేనెటీగల పెంపకంపై ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను ఐటీడీఏ కార్యాలయంలో, అదేవిధంగా 9848687871, 8897622042, 9032313933 నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు. శిక్షణలో పాల్గొనే వారికి తేనెటీగల పెంపకంలోని మెలకువలతో పాటు, మార్కెటింగ్ తదితర అంశాలను బోధిస్తారు.

## మొక్కలను సంరక్షించుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**ఇంద్రవెల్లి,మే28, సూర్య మేజర్ న్యూస్ :**

నర్సరీలో మొక్కలను సంరక్షించుకోవడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇంద్రవెల్లి ఎంపీడీవో భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని డొంగర్ గావ్ గ్రామ నర్సరీ మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క నర్సరీలో పదివేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. గ్రామ ప్రజలకు కావలసిన మొక్కలను నర్సరీలో పెంచాలని,సిఫ్టింగ్,గ్రేడింగ్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు ఆయన సూచించారు. ప్రతి ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున అందించి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జీవన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి జధవ్ హితేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ విఠల్, అంకుస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ

# వేడుకలకు ఏర్పాట్లు

**శ్రీరాంపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్:**

జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్ల పై ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవ రెడ్డి సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ తెలంగాణ





ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తిచేసి ఈ వేడుకలను దిగ్విజయం చేయవలసిందిగా వివిధ విభాగాల అధిపతులను ఆదేశించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే వేడుకలు చూడడానికి వచ్చిన ఆహుతులకు అన్ని సదుపాయాలను కల్పించడానికి కావాల్సిన ముందస్తు ప్రణాళికలు వేసుకుని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉదయం 08.00 గంటలకు నస్పూర్ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుండి షిర్కే సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి 9 గంటలకు జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఉన్న అమరవీరుల స్తూపం వద్ద, అలాగే ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేయడం జరుగుతుందని తెలియజేశారు. సాయంత్రం 6 గంటలకు వివిధ స్టాల్స్ ఓపెన్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగికి, ఉత్తమ సేవ సభ్యులకు, సింగరేణి పాఠశాల ఉత్తమ విద్యార్థులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ప్రగతి మైదానం కూడా ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వి పురుషోత్తమ రెడ్డి,ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్,శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి , ఎస్ ఆర్ పి 1&3 ఏజెంట్ గోపాల్ సింగ్ , డీజీమ్ ఐడ్ చిరంజీవులు , డీజీమ్ (పర్ )పి అరవింద రావు , డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, ఇన్చార్జి డిజిఎం వర్క్ షాప్ మల్లయ్య,డి వై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు,ఆర్ కె గ్రూప్ ఏజెంట్ రాముడు , అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి , ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ , ఏరియా సర్వే అధికారి వెంకటేశం,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, అన్ని గనుల మేనేజర్లు,వివిధ విభాగాల ఆధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకై దరఖాస్తులు

**కాసిపేట,మే 28 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అందే నాగమల్లయ్య తెలిపారు. దరఖాస్తులకై tsmodelschools.com వెబ్ సైట్ ద్వారా ఈ నెల 31వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని , మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఈసి గ్రూపులలో 40 సీట్ల చొప్పున అందుబాటులో ఉన్నాయని, పదో తరగతిలో పొందిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయించబడుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**గుడిహత్నూర్,మే28 మేజర్ సూర్య న్యూస్**





విద్యార్థులు కష్టపడి చవుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని డిఇఓ ప్రణీత అన్నారు మంగళవారం ఏకలవ్య ఫౌండేషన్ విద్యా వాహిని ఆధ్వర్యంలో గిరిజన శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి ప్రణిత పాల్గొని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మండల టపర్లుగా రావడం ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించడం చాలా గొప్ప విషయమని అభినందించారు. అదే విధంగా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో వుండాలని, సూచించారు. అదే విధంగా ఏకలవ్య ఫౌండేషన్ వైస్ చైర్మన్ మీర్ కుమార్ పరియాల్ మాట్లాడుతూ విద్యార్థులు పెద్ద పెద్ద చదువులు చదివి గొప్పవారు కావాలని వారికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ ఆదిలాబాద్ జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలే బలోపేతం చేయడానికి పనిచేస్తుందని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ సీఈవోమధుకర్, డా. కైలాస్, ఎస్ సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్,నారి వినోద్, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు దిగంబర్,ప్రశాంత్,ఆకాష్, ద్రోణాచారి ,పరమేశ్వర్,అనిల్,సంతోష్,ముత్యం,రాహుల్,దినేష్, హరీష్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం

**కాసిపేట, మే 28, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో ఉచిత అంబలి కార్యక్రమం నిర్వహించారు. కొక్కిరాల రఘుపతి రావు జ్ఞాపకార్థకంగా ఉచిత అంబలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత అంబలి కార్యక్రమాన్ని గత 54 రోజులుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అన్నం కుమార్,వంశీ, ఒసీసీ కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.



## డీఈవో ఆదేశాలను బేఖాతారు చేస్తున్న మండల విద్య అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి



**మంచిర్యాల టౌన్, మే 28,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ఏవో రాజేశ్వర్ కి జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యాశాఖ అనుమతులు లేకుండానే ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలు ఏర్పాటు అవుతున్న స్పందించని మండల విద్యాశాఖ అధికారి పైన చెర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా మాట్లాడుతూ బెల్లంపెల్లి మండలంలో,పట్టణంలో ఎలాంటి విద్యాశాఖ అనుమతులు లేకుండానే ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలు ఏర్పాటు అవుతున్న సదరు మండల విద్యాశాఖ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ప్రైవేటు పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా అబ్యాస పాఠశాలను విద్యాశాఖ నుండి గాని,ఇతర శాఖల నుండీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఏర్పాటు చేస్తున్నారని,డీఈవోకి పది రోజుల ముందు పిర్యాదు చేయగా డీఈవో వెంటనే సంబంధిత మండల విద్య అధికారికి ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేసి అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలని తెలిపిన, నిర్లక్షంగా వ్యవహరిస్తూ సదరు మండల విద్య అధికారి ప్రైవేటు పాఠశాలలతో లాలూచీ పడి ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న బెల్లంపల్లి మండల విద్య అధికారి పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేసి,తక్షణమే అబ్యాస పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని, పాఠశాల సీజ్ చేసి, అనుమతులు ఇవ్వద్దని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూర్ అఖిల్,రియాజ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం అంగడి బజార్‌లో తగిన ఏర్పాట్లు

### - మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలో బుధవారం జరిగే వారసంత ఏర్పాట్లను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,మున్సిపల్ కమిషనర్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలో ప్రతి ఆదివారం, బుధవారం రోజులలో జరగబోయే వారసంతను పాత అంగడి బజార్ మార్కెట్లో ఏర్పాటు చేయించామని,చిరు వ్యాపారులు,కూరగాయల వ్యాపారస్తులతో పాటు ప్రతి ఒక్కరు సహకరించి పాత అంగడి బజార్ మార్కెట్లో కూరగాయలు విక్రయించుకోవాలని అన్నారు. ప్రధాన రహదారి రోడ్లకు ఇరువైపులా అమ్ముతున్న కూరగాయల దుకాణాలను తొలగించి, పాత మార్కెట్లోకి మళ్ళించడం వల్ల వాహనదారులకు మరియు ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆంబులెన్స్ కు దారి సులభమవుతుందని అన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది కేటాయించిన బాక్సులలో కూర్చొని కూరగాయలు విక్రయించుకోవాలని, బుధవారం, ఆదివారం రోజున అంగడిలను ఇక్కడే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,మున్సిపాలిటీ అధికారులు ఏఈ తిరుపతి , మనల శంకర్,ఫిరోజ్,మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి

## అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 28మే సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలు-2024లో రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు భాగంగా ఈ నెల 13న జరిగిన పోలింగ్ కు సంబంధించి జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అ %శ్రీ%న్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల






సంబంధిత ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అవకతవకలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ రోజున పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), 001-సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 005-ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ ఎన్నికల అధికారి దాసరి వేణు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 001-ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో భాగంగా జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఆదిలాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల-కళాశాలలో నిర్వహించే సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 001- తిరుపూర్ నియోజకవర్గానికి 14 టేబుళ్ళు, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 16 టేబుళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్ ను నియమించడం జరిగిందని, కౌంటింగ్ నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్లను అనుమతించకుండా చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సెంటర్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపులో రౌండ్ల వారీగా వివరాలను పంపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసిల్దార్ శ్రీనివాస రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోనీ అని సమస్యలను పరిష్కరిస్తాం

### - అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి

### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించేందుకు అన్ని




శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంఎల్ఏ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న దుకాణాలపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కరెంటు కోతలు లేకుండా కరెంటు శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. త్రాగు నీటి సమస్యలను త్వరీత గతిన పరిష్కారించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి స్థానిక డాక్టర్లు ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. ఇటీవల ఫారెస్ట్ ను ధ్వంసం చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోలన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీడీఓ అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**శ్రీరాంపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్:**

రక్తదానం చెయ్యడమంటే ప్రాణదానం చేయ్యడంతో సమానమని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 8 డిస్పెన్సరీలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక సేవలో ముందుంటుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ, డయాలసిస్ రోగులకు అత్యవసర ఆపరేషన్లకు మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ రక్తదాన శిబిరంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులు విభాగాలు చెందిన 59 మంది కార్మికులు రక్తదానం చేయగా వారిని శిరాంపుర జిఎం సంజీవరెడ్డి ప్రశాంత్ అభినందించి ప్రశంస ప్రభుత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ డాక్టర్ రమేష్ బాబు, హెల్త్ అధికారి డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఏఐటియుసి నాయకుడు కొమురయ్య, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, సిబ్బంది విజయ్, సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





### ప్రజల సమస్యల పరిష్కారానికి

## సోషలిజమే మార్గం

### - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అబ్బాస్



**తలమడుగు, 28మే, సూర్య మేజర్ న్యూస్**

మానవాళిసమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు సోషలిజమే పరిష్కార మార్గం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ అన్నారు. మంగళవారం సీపీఎం ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు రెండు రోజులపాటు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి ముందుగా పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడరు . పెట్టుబడి దారి విధానాలతో మానవ సమాజం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, మానవ శ్రమ దోపిడీ పద్ధతుల నుండి బయట పడాలంటే మానవ సమాజానికి సోషలిజమే పరిష్కార మార్గమని ఆయన అన్నారు .ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పెట్టుబడి దారి విధానాల వల్ల నిరుద్యోగం, ఆకలి కేకలు, ప్రజల మధ్య ఎలాంటి ఆర్థిక, సామాజిక శ్రమ దోపిడీ చేస్తున్నాయో తెలుసుకొని ఆ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలని చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో ధనిక, పేద అంతరాలు తొలగాలన్న, సమాజం లో శ్రామికుల జీవితం లో వెలుగులు రావాలన్న శ్రామిక వర్గ సోషలిజం వస్తేనే సాధ్యం అవుతుందని తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడి దారులకు ఎర్ర తివాచి పరుస్తూ శ్రామికుల సంపదను కార్పొరేట్ పెట్టుబడి దారులకు దానోహం చేస్తుందని అన్నారు. రైతుల డిమాండ్ కు సరిపడ విత్తనాలు అందుబాటులో ఉంచాలి. కృత్రిమ విత్తన కొరతను సృష్టించి వ్యాపారాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు .నకిలీ విత్తనాలు ఒకవైపు కృత్రిమ కొరత మరోవైపు రైతులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారులపై పీడీ అక్ట్ ప్రయోగించాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్ కు తగినట్టుగా విత్తనాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తొడసం భీంరావు, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు లంకా రాఘవులు, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు మంజుల, సోమేశ్, గంగన్న, నేతలు లింగాల చిన్నాన్న విష్ణు, కొట్నాక్ సక్కుమదవి నాగోరావ్, కనక మలకు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

**ఆసిఫాబాద్, 28 మే సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేయుటకు గడువు ఈ నెల 31 వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ గడువు 25న ముగియగా విద్యార్థుల మరియు తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు 31 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసి, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో గ్రూపుకు 40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉండగా, పదవ తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు wwwtsmod-elschools.com వెబ్సైట్ ద్వారా ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని, పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సూర్య www.suryaa.com
బుధవారం 29 మే 2024

## నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు

### - నకిలీ విత్తనాలు అమితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలపాలి - లూజుగా ఉన్న సంచులలో విత్తనాలు కొనుగోలు చేయరాదు - వ్యవసాయ శాఖ అధికారి డి వందన

**కాసిపేట,మే 28,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కోనూర్,కానికలాపూర్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి వందన ఆధ్వర్యంలో విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన దుకాణాలలో మాత్రమే



విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని దానిని పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకావాలని, డీలర్లు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు. దళారుల దగ్గర నకిలీ విత్తనాలు తీసుకొని మోసపోవద్దని , ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ శాఖకు సమాచారం ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె రమ్య,టి అంజలి, రైతులు పాల్గొన్నారు.

## శతాదిత వృద్ధుడు

### బెల్లంపల్లి వాసి గుండా రాజం (107) కన్ను మూత

**బెల్లంపల్లి, మే 28, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన శతాధిత వృద్ధుడు గుండా రాజం( 107) మంగళవారం తెల్లవారుజామున తన నివాసంలో కన్నుమూశారు. నాటి స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా గుండా రాజం పాల్గొన్నట్లు స్థానికులు పేర్కొన్నారు. గుండా రాజం- గుండా పోసు దంపతులకు ఇద్దరు కొడుకులు ముగ్గురు బిడ్డలు ఉన్నారు. పెద్దకొడుకు గుండా చంద్ర మాణిక్యం ,చిన్న కొడుకు గుండా రాములు, పెద్దకూతురు మహంకాళి (హైదారాబాద్)రెండవ కూతురు రాజేశ్వరి ( మహారాష్ట్ర లోని రాజూర),మూడవ కూతురు సరోజ బెల్లంపల్లిలు ఉన్నారు.రాజం 1917లో తాండూర్ మండలం రేచిని



గ్రామంలో గుండా లింగయ్య - శాంతమ్మ దంపతులకు జన్మించారు.రాజం బెల్లంపల్లిలో బొగ్గుగనులు ఏర్పాటు కావడం తో ఉపాధి నిమిత్తం సొంత గ్రామం నుంచి బెల్లంపల్లి కి వచ్చారు ఈ ప్రాంతంలోని పలుగనుల్లో సింగరేణి కార్మికునిగా పనిచేశారు.నాలుగున్నర దశాబ్దాల క్రితం పదవీ విరమణ పొందిన ఆయన తన పని తాను చేసుకుంటూ ఉండేవాడు. అతని భార్య రెండేళ్ళ క్రితం చనిపోగా,చిన్న కొడుకు కూడా ఏడేళ్ళ క్రితం చనిపోయాడు.కాగా రాజం సిపిఐ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతున్నారు రాజం మరణ వార్త తెలియగానే అతని సన్నిహితులు ,సీపీ ఐ పార్టీ నాయకులు,అతని బంధువులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు నివాళులర్పించారు.

# నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యా ప్రతినిధి,మే28, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయంతో పాటు కృత్రిమ ఎరువుల కొరతను అరికట్టే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నకిలీ విత్తనాల విక్రయం, కృత్రిమ ఎరువుల కొరత, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం తరలింపు అంశాలపై జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, ఎ.డి.ఎ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి వరిధాన్యం తరలించకుండా వ్యవసాయ విస్తరణాధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అంతర్రాష్ట్ర చెకోపోస్టుల వద్ద, నదీ మార్గాన తరలింపు జరుగకుండా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో సాగుకు అవసరమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో 292 షాపుల ద్వారా విక్రయించడం జరుగుతుందని, ఈ క్రమంలో షాపులలో ఉన్న నిల్వలు, విక్రయ వివరాలు, కొనుగోలు చేసిన రైతుల వివరాలతో నివేదిక రూపొందించాలని, ప్రతి షాపులో స్టాక్ నిల్వలు, ధరలతో కూడిన పట్టిక ప్రదర్శించాలని తెలిపారు. అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలు నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఫర్టిలైజర్ షాపులకు అనుమతుల మంజూరులో నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విక్రయదారులు కృత్రిమ కొరత సృష్టించకుండా ప్రతి షాపులో ప్రదర్శన బోర్డు ఏర్పాటు చేసి స్టాకు నిల్వలు, విక్రయ వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు షాపులకు సరఫరా చేసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు సాగు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలు, ఎరువుల పంపిణీ జరిగేలా చూడాలని తెలిపారు. అధిక దిగుబడి సాధించేందుకు రైతులకు అవసరమైన సాగు మెళకువలను అందించాలని, పంట సాగుకు అవసరమైన సూచనలు, సలహాలు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువుల వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించాలని, ఫర్టిలైజర్ షాపులు, స్టాక్ నిల్వలపై మండల వ్యవసాయాధికారులకు పూర్తి వివరాలు తెలిసి ఉండాలని తెలిపారు. విత్తనాలు, ఎరువుల పంపిణీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పంట సాగు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా ప్రతి రైతుకు పంపిణీ జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని, ఫర్టిలైజర్ షాపుల యజమానుల సమన్వయంతో పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు లో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి



**కడెం,మే 28, సూర్య మేజర్ న్యూస్ :**

స్నానం చేయడానికి వెళ్లి నీటిలో మునిగి యువకుడు మృతి చెందిన ఘటన కడెం మండలములో చోటుచేసుకుంది . వివరాలు ఇలా ఉన్నాయి.కడెం ప్రాజెక్టు మరమ్మతుల పనుల నిమిత్తం వచ్చిన భైంసా మండలం మాత్రీ గ్రామానికి చెందిన శివాజీ మాధవ్ (23) అనే యువకుడు కడెం ప్రాజెక్టు వద్ద మరమ్మతులు పనులు చేయడానికి వచ్చి ప్రాజెక్టులో పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో మాధవ్ మృతదేహాన్ని వెలికి తీశారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బాధితుడికి మొబైల్ అప్పగింత

**కాసిపేట,మే 28,సూర్య మేజర్ న్యూస్**

పోయిన మొబైల్‌ను భాదితుడికి అప్పగించిన కాసిపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్.సిఈఐఅర్ పోర్టల్ www.ceir.gov.inను ఉపయోగించి పోయినటువంటి మొబైల్‌ను గుర్తించి బాధితుడైన మామిడి గూడ గ్రామానికి చెందిన లావుడ్య శ్రీనివాస్‌కు అప్పగించినట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగ లేదా పోగొట్టుకున్నట్లు అయితే వారు సిఈఐఅర్ పోర్టల్ ద్వారా అట్టి నంబర్ ను www.ceir.gov.inసైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపర్చాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్సును పట్టుకోవడం జరుగుతుందని,కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




## ప్రమాదానికి గురైన మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

**ఖానాపూర్ రూరల్,మే 28. సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు బండారి కిషోర్ దంపతులు రోడ్డు ప్రమాదానికి గురై గాయాలు కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని విషయం తెలుసుకున్న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మంగళవారం పద్మావతి నగర్ కాలనీలో ఉన్న వారి నివాస గృహానికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పరిమి లత సురేష్,యూత్ సభ్యులు రవి, సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయండి

## - జిఎం ఏ మనోహర్




**రామకృష్ణాపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**
జూన్ 2న సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ కోరారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించే విధంగా ఉండాలని సూచించారు. జూన్ 2న ఉదయం రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సూపర్ బజార్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి, రామాలయంలోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా సాయంత్రం తెలంగాణ రుచులు, తినుబండారాల స్టాల్స్ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి కార్మికులకు
## లాభాల వాటా జూన్ మాసంలోనే చెల్లించాలి
### - హెచ్ఎంఎస్ డిమాండ్

**మందమర్రి టౌన్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**
జూన్ మాసంలోనే సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే ప్రతి సంవత్సరం లాభాల వాటాను సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో చెల్లించే వారని విమర్శించారు. మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఏప్రిల్, మే మాసాలలో ఆడిటింగ్ నిర్వహించి,




ప్రతి సంవత్సరం జూన్ నెలలో లాభాల వాటా ఇవ్వాలన్నారు. జూన్ నెలలో లాభాల వాటా ఇవ్వడం వల్ల కార్మికులకు పిల్లల చదువుల భారం పడకుండా ఉంటుందని తెలిపారు. కార్మికుల నుండి ఏ విధంగా అయితే ముందే ఐటీ డబ్బులు ఏ విధంగా రికవరీ చేస్తున్నారో, అదే విధంగా యాజమాన్యం లాభాల వాటాను సైతం జూన్ నెలలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగరేణి ఆర్జించిన లాభాల ఆడిటింగ్ వివరాలకై నిర్వహించే సమావేశంలో లాభాల వాటాను చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, ఏరియా నాయకులు చొప్పరి రామస్వామి, అశోక్ కుమార్, బిరుదుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శివైక్యం చెందిన శివుని నంది వాహనం

**రామకృష్ణాపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**





రామకృష్ణాపూర్ పట్టణ పరిధిలోని (ఎద్దు) అనగా శివుని నంది వాహనము శివైక్యం చెందినదని (ప్రాణం విడిచిందని) మూగజీవుల సేవా సంఘం వారికి తెలపడంతో సనాతన సంస్కృతి సాంప్రదాయాల పద్ధతిలో మంత్రోచ్ఛారణలతో పసుపు, కుంకుమ, కర్పూరం హారతి, కొబ్బరి కాయతో సగర్వంగా భూమాత ఒడికి చేర్చబడిందని తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా పట్టణ ప్రాంత వాసులకి వివరిస్తూ, మూగజీవులకు ఎలాంటి ఆపద వాటిల్లిన మూగజీవుల సేవా సంఘం మంచిర్యాల వారికి తెలియపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూగజీవుల సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల హరిప్రసాద్, కోశాధికారి రమణరావు, అసిస్టెంట్ కోశాధికారి మర్రి స్వామి,మహేష్,సన్నీ,శ్రావణ్ కుమార్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నిర్మల్ ,మే 28, సూర్య. మేజర్ న్యూస్**
కథానాయకుడిగా ముఖ్యమంత్రిగా ప్రజాసేవతో తెలుగు ప్రజల గుండెల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచిపోయారని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.



### ఘనంగా శ్రీ మురళీకృష్ణ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**నిర్మల్ ,మే 28, సూర్య మేజర్ న్యూస్**



జిల్లాకేంద్రంలోని శ్రీ మురళీకృష్ణ ఆలయం 14వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, హారతి కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆలయంలో ఉత్సవమూర్తి ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇందులో పొలిశెట్టి కిషన్, గంప శ్రీనివాస్, కుర్ర సత్యనారాయణ, పద్మనాభగౌడ్ తదితరులు ఉన్నారు.

## బెల్లంపల్లి: 'ఆటో స్టాండ్ భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి'

**బెల్లంపల్లి టౌన్ మే 28 సూర్య మేజర్ న్యూస్,**
బెల్లంపల్లిలోని ఆటో స్టాండ్ స్థలాన్ని కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్లకు ఇవ్వాలని ఆటో డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ అధికారులను కోరారు. ఆయన మాట్లాడుతూ. ఆటో స్టాండ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమార్కులు అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నారని అన్నారు. అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించి ఆటో స్టాండ్ పక్కా భవనం నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇదే విషయంలో మున్సిపల్ కమిషనర్ కు కంప్లైంట్ చేయగా, మంగళవారం మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలను తొలగించారు. అని అన్నారు మేము అధికారులను కోరేది, అక్రమాదారుల నుండి మా స్థలాన్ని కాపాడి మాకు అందించాలని, అధికారులను కోరుతున్నానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్



**నిర్మల్ ,మే 28, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మతిన్ తండ్రి మంగళవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్.. మతిన్ నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట పలువురు కౌన్సిలర్లు,నాయకులు ఉన్నారు.

### ఈశ్వరి మాత ఆలయంలో భక్తుల పూజలు

**నిర్మల్ ,మే 28, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈశ్వరీ మాత ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాత విగ్రహానికి ఉదయం పంచామృతలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.



## అధికారులు సమిష్టిగా పని చేయాలి

### - గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి

### -సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**పెంబి, మే 28, సూర్య మేజర్ న్యూస్:**
గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా కవిత అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కారిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న




దుకాణాలపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కరెంటు కోతలు లేకుండా కరెంటు శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి స్థానిక డాక్టర్లు ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహనా కల్పించాలన్నారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులను ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా కవిత , ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్, ఎంపీవో రత్నాకర్ రావు, మాజీ ఎంపీటీసీ లు గంగారెడ్డి, రామారావు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కారిస్తాం

### -ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ -పెంబి మండలంలో విస్తృత పర్యటన -పలువురిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేత

పెంబి, మే 28,సూర్య మేజర్ న్యూస్:
గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి మండలంలోని పుల్గంపాండ్రి, తాటిగూడ, లోతర్యతండా, ఇటిక్యాల, ఇటిక్యాల తండా, పెంబి తండా, కొసగుట్ట తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలైన నీటి, రోడ్లు, అంగన్వాడీ భవనము, బస్టాండ్, డ్రైనేజీ, పసుపుల బ్రిడ్జి, కరెంటు సమస్యలను త్వరలో పరిష్కారిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 4నెలలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయాలకె గ్యాస్, ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల భీమా కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. ఈ ప్రాంత బిడ్డగా మీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. తదనంతరం తనవంతుగా ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, జేబీఎం జిల్లా అధ్యక్షులు తులాల సధశివ్, నాయకులు మల్లెపెల్లి స్వామి,చెన్నూరి ఉపేందర్,బోరె రమేష్, తోకల మహేందర్, మోహన్ రెడ్డి, రాజు, నర్సయ్య పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### పలు సమస్యలు పరిష్కరించాలని జీఎంకు

## ఏఐటీయుసి నాయకుల విన్నపం

### - పరిష్కరిస్తానని జీఎం హామీ

**మందమర్రి టౌన్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి ప్రాంతంలోని సింగరేణి పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయుసి నాయకులు సోమవారం ఏరియా జీఎం ఏ మనోహర్ దృష్టికి తీసుకు వెళ్ళగా, అందుకు జీఎం సానుకూలంగా స్పందించారని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలోని వాకింగ్ ట్రాక్ పూర్తిగా చెడిపోవడంతో వాకింగ్ చేసే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుపగా, తక్షణమే వాకింగ్ ట్రాక్ ను నిర్మిస్తామని



జీఎం హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా సిఈఆర్ క్లబ్ లో సిమ్మింగ్ పూల్ లో నీటి శుద్ధ ప్లాంట్ లేకపోవడంతో స్విమ్మింగ్ చేసే వారికి దురదలు వస్తున్నాయని జీఎం దృష్టి తీసుకు వెళ్ళగా, ఫిల్టరైజేషన్ చేసి, మంచి నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారన్నారు. ఏరియాలోని భూగర్భ గనులలో బొగ్గు ఉత్పత్తి చేసే ఎస్డిఎల్ యంత్రాలు పాతవి కావడంతో ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, కొత్త ఎస్డిఎల్ యంత్రాలు తీసుకురావాలని కోరగా అందుకు జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఏరియాలోని కాసీపేట 2 గనిలో మ్యాన్ రైడింగ్ లేకపోవడంలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా మ్యాన్ రైడింగ్ ను ఏర్పాటు చేయాలని తెలుపగా, త్వరలోనే కార్మికులకు మ్యాన్ రైడింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జీఎం కు ఏఐటీయూసి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతి గౌడ్, దినేష్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుని స్మరణలో ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

### - చిరస్థాయిగా ఎన్టీఆర్ కీర్తి - బి సంజయ్ కుమార్

**మందమర్రి టౌన్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**
సూర్య చంద్రులు ఉన్నంత కాలం ఎన్టీఆర్ కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించి ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు, తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రదాత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఒక్క రూపాయికే కిలో బియ్యం ఇచ్చి పేద ప్రజల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహా నాయకుడని, ఎన్టీఆర్ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా ప్రతి ఒక్కరికి కూడు, గూడు అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రభుత్వ హయాంలో సింగరేణిలో పరుగు పందెం పెట్టి 3500 ఉద్యోగాలు కల్పించారని, ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నాయకుడని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మహిళా కార్యదర్శి షరీఫా, పట్టణ ఇంచార్జ్ వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ, నాయకులు రాజేశ్వర్ రావు, జూపాక సంధ్య, కారం రాజు, విజయ్, గిరి, శంకర్, హాకీమ్, కరిదె తిరుపతి, వద్నాల సత్యనారాయణ, మాధవరావు, గిర్నాల శ్రీనివాస్, హబీబ్, సుగుణ, లక్ష్మీ, కమల, భాగ్య, నరసయ్య, రజిత, గోపాల్, రంగనాథ్, రాజేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం



**మందమర్రి టౌన్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియా పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యుల ఆధ్వర్యంలో 108 సార్లు సామూహికంగా ఓంకార నాదంతో హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో పఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమాన్ చాలీసా పారాయణ ప్రవచకులు శ్రీనివాసులు హాజరు కాగా, ఆయన తన వెంట శ్రీరామపాదుకలు తీసుకురాగ, వాటికి ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ చాలీసా పారాయణము ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ మాల దారణ స్వాములు, భక్తులు, సుమారు 300 మందికి పైగా పాల్గొనడంతో ఆలయ ప్రాంగణమంతా పండగ వాతావరణంతో, జై శ్రీరామ్, జై వీర హనుమాన్ నామస్మరణలతో మారు మ్రోగింది. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ హనుమంతుని ఆరాధన వలన సర్వకార్య సిద్ధి కలుగుతుందని, హనుమాన్ చాలీసా పఠించిన, వింటే కూడా సమస్త పీడలు, భయాలు తొలగి, అష్టైశ్వర్య ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిటైర్డ్ కార్మికుల 11వ వేజ్ బోర్డ్ రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యుటీ ఎప్పుడిస్తరు?

**రామకృష్ణాపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ సూపర్ బజార్ చౌరస్తాలోని రిటైర్డ్ కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి మాట్లాడుతూ.. జూలై 01 2021 నుండి ఏప్రిల్ 312023 వరకు వివిధ కారణాల రీత్యా ఇన్ వాలిడేషన్, సర్వీసు పూర్తి చేసి దిగిపోయిన కార్మికులకు ఇప్పటివరకు 11వ వేతన ఒప్పందం ప్రకారం నూతన పెన్షన్ చెల్లించాల్సి ఉండగా చెల్లించడం లేదని, గతంలో రిటైర్డ్ కార్మికుల సమస్యల పట్ల సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఇచ్చిన లేఖకు స్పందించి రిటైర్డ్ కార్మికుల వివరాలను అడిగిన యాజమాన్యం మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వారికి కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఆలస్యం చేయడం, పెన్షన్ ఆర్డర్లు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని 20 లక్షల కన్నా గ్రాటేడ్ తక్కువ వచ్చిన వారికి కూడా కొత్త బేసిక్ ప్రకారం లెక్క చేసి మిగిలిన గ్రాట్యుటీ డబ్బులను వెంటనే చెల్లించాలని, యాజమాన్యం సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం చేసుకొని నూతన రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు ఇచ్చి కొత్త పెన్షన్, పెన్షన్ ఏరియర్స్ వెంటనే చెల్లించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంపిఎఫ్, గ్రాట్యుటీ మెడికల్ కార్డు, పెన్షన్ ఆర్డర్ కాపీలను రిటైర్మెంట్ రోజునే గనుల పైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ ఐలయ్య, సారయ్య, సత్యనారాయణ, కొప్పుల.రఘు, మహేందర్, కిష్టయ్య, రాములు పాల్గొన్నారు.

